అదో పల్లెటూరు.

ఏ ఊరైనా కావచ్చు- మొత్తం మీద రత్న గర్భ గర్భంలోని ఎనభై నాలుగు లక్షల రత్న పేటికల్లో అదొకటి.

అందరు భారతీయుల్లాగే, ఆ ఊళ్ళో వాళ్ళు కూడా పవిత్రమైన ఆర్ష మహర్షుల ధర్మనిరతికీ,



హరిశ్చంద్రుడి సత్యసంధతకూ, సత్యకాముని నిష్కాపట్యానికీ, రాక్షసమంత్రి రాజభక్తికీ అలాగే అందరు భారతీయులకూ అజన్మలక్షణమైన ఆరంభ శూరతకూ—వారసులు.

చాణుక్యుడూ, యుగంధరుడూ, గాంధీ — అందరూ మన వారే కనక, వారి వారి సంతతి వారుకూడా సక్రుత్తుగా ఉండక పోలేదు.

దేశంలోని అన్ని ఊళ్ళలో లాగే ఆ ఊళ్ళో నా ఒక శిధిల దేవాలయమూ, కాళ్ళూ చేతులూ కదల్చలేని ఒక నిస్సహాయుడైన దేవుడూ, అన్ని దేవాలయాలకు ఉన్నట్లే, దానికీ అనుశ్రుతంగా వస్తూన్న ఒక స్థలపురాణమూ, ఒక అర్చకుడూ — ఆ అర్చకుడికి ఒక చరిత్రా ఉన్నాయి.

సామాన్యంగా అలాంటి సత్య సామాన్యులైన అర్చకులకు చరిత్ర అంటూ ఏమీ ఉండవు. (గోత్రాలూ, గోత్రపురుషులూ, వంశ వృక్షాలూ, ఇత్యాదులు తప్ప). కానీ, ఆ అర్చకుడికి మాత్రం ఒక చిన్న చరిత్ర ఉంది. అదే లేకుంటే, అతడు ఇలా కాక, మరోలా ఉండేవాడు.

తన లాంటి చాలా మందిలా, ఆయనకు సంసారం లేదు. ఒకప్పుడో ముసలి తల్లీ, ఒక భార్యా ఉండేవారు. కానీ వాళ్ళను ఆయన చేతులారా పోగొట్టుకున్నాడు. రక్తపు రేషీ ఉద్రేకంగా ఉన్నప్పుడు తన్నాడు వసులు చాలా చేశాడు. ఆస్వాతంత్ర్యం ప్రారంభించిన అర్చక వృత్తి, మానం మెట్టి, వైరాగ్యంతో "స్వాతంత్ర్యం" అన్నాడు, స్వతంత్రన్నాడు, స్వదేశీ మంత్రం అన్నాడు. ఉపవాసాలు జన్మహక్కన్నాడు—ఇంకా ఏమీ ఏమేమో అన్నాడు. ప్రజా ప్రభుత్వాల మని చెప్పుకునే పరిస్థితి మాటంటే సహించడం లేదే — ఇక రాచరిక ప్రభుత్వం, అందునా పరాయిది. అదేం ఊరు కుంటుంది? సహజంగానే ఆగ్రహించి, ఏళ్ళకొద్దీ చీకటి కొట్లో పడేసింది.

తరవాత తరవాత దేశంతోపాటు ఆయనకూ స్వాతంత్ర్యం వచ్చి, కొట్లోంచి బయట పడి ఊళ్ళోకొచ్చేసరికి, తల్లీ పెళ్ళాం చచ్చిపోయి ఉన్నారు. పెళ్ళాం సంగతి ఎవరూ ఏమీ చెప్పలేక పోయారని కాదు కానీ చెప్పకుండా ఉండిపోయారు. మరి ఆయనేమను కున్నాడో ఏ నిర్ణయించాడో కాని అప్పట్నించీ అలా ఏకాకిగా, మళ్ళీ అర్చకుడి గానే ఉండిపోయాడు.

ప్రజా ప్రభుత్వం రాజకీయ బాధితులకు ఏమేమో చేసిందన్నారు ఏమేమో ఇచ్చిందన్నారు కానీ, ఆయనకు మాత్రం ఏమీ అందలేదు. ఏదో నలుగురికీ వళ్ళ మధ్య నాలుకలా ఉంటూ, ఏదోలా జీవితపు రోజుల్ని ఈడ్చుకొస్తున్నాడు. ఆయనిప్పుడు రోజూ కాకే పూట అదీ దేవుడికి పెట్టిన నైవేద్యం తప్ప మరేమీ ముట్టడు. భక్తి ఎక్కువయ్యో భుక్తికి తక్కువయ్యో ఆ సంగతి ఆయనకీ, ఆయన దేవుడికీ (ఆయనకు జీతమూ, దేవుడికి నైవేద్య సంభారమూ ఇచ్చే) దేవాలయ కమిటీ ఛైర్మన్ రాజుగారికీ మాత్రమే తెలుసు.

ఇక రాజుగారి సంగతి.

ఆయన మొదట్లో ఆ ఊరికి రాజుగారే. ఇప్పుడూ రాజే. అయితే అలాంటి వారినిప్పుడు రాజు అనరు, అధికార వికేంద్రీకరణ విధానం ప్రకారం పంచాయితీ అధ్యక్షులంటారు. ఆయన గొప్ప శాంతికాముకుడు. అందుకే పూర్వాశ్రమంలో ఆయన రాజుగా ఉన్నప్పుడు, చక్రవర్తులకు చాలా విధేయుడుగా ఉండే వాడు. రాజద్రోహాని కొడిగట్టి, అశాంతిని రేపుతున్న ముప్పై కోట్ల మందిని నిరసించిన మూడు వేల మందిలోనూ ఆయనొకడు.

ఎలాగైతే నేం, ఆకలితో అంతా పల్లెల్లా తగిలి, తెల్ల చక్రవర్తుల్ని భారతదేశ మనే పట్టె మంచం మీంచి పక్కకు నెట్టారు. తామే చక్రవర్తులయ్యారు. రాజుగారు చాలా మెత్తటి మనిషి. ఏ కీసాలో పోస్తే ఆ సీసా ఆకారంలోకి వచ్చే ద్రవ పదార్థంలాంటి వారు, పాపం. ఆయనొక్కరే కాదు— ఆయన పేరున్న లిస్టులో ఉన్న మూడు వేలమందీ అంతే. శాసనాల్ని వ్యతిరేకించడం, చక్రవర్తులపై తిరగబడి అశాంతిని రేపడం వాళ్ళ నైజానికే విరుద్ధం. అందుకే కిరీటాలు వదిలేసి టోపీలు ధరించారు. దేశమన్నారు, ప్రజ అన్నారు సేవన్నారు, సీనియర్లం దరూ తమ తమ ఊళ్ళు వదిలి, తాలూకాలు వదిలి జిల్లాల మీదా రాష్ట్రాల మీదా దేశం మీదకూడా పడ్డారు కానీ, వాళ్ళ సీనియారిటీ లిస్టులో మన రాజు గారి పేరు చాలా కిందుగా ఉన్నందు వల్ల ఆయన్ని ఊరు వదిలి రావద్దన్నారు. మంచం ఉన్నంతే కాళ్ళు చాపుకునే తత్త్వం గల రాజుగారు, కోరిక కష్టానికి మూలం అనే బౌద్ధతత్త్వాన్ని బాగా జీర్ణించుకున్న వారు గనుక, అక్కడే ఆ ఊళ్ళోనే ఉండి పోయారు.

వాళ్ళూరి పంచాయతీకి మొదటిసారిగా ప్రెసిడెంటయిన తరవాత ఊరి ప్రజల్ని గూర్చి చాలా శ్రద్ధ తీసుకున్నారు. ఊళ్ళో బడి ఉంటే పిల్లలు చదువుకుని, వృత్తులు మరిచి పనికి మాలిన వాళ్ళవుతారనీ మంచిరోడ్డూ బస్సులూ ఉంటే బస్తీలకు తిరిగి చెడిపోతారనీ, బడీ—బాటా, బస్సూ లాంటి వేవీ రాకుండా కట్టుదిట్టాలు చేశారు.

రెండో సారి ఆయనొద్దన్నా వినకుండా వచ్చిన స్కూల్ని జీవకారుణ్యంతో తమ పశువులకు పాకగా మార్చి, పంతుల్ని తనింట్లోనే తిని, తమ వ్యవహారాలు చూస్తూ తమ పిల్లలకు మాత్రమే చదువు చెబుతూ ఉండి పొమ్మన్నారు. బదిలీలు చేసి, ఆయన్ని అవస్థలు పెట్టవద్దని పై వారికి నచ్చ చెప్పారు. కరెంటొస్తే వెలుగెక్కువై కళ్ళు పాడవుతాయని, అదీగాక, తెలియని జనం వైర్లు ముట్టుకుని షాక్ తిని చస్తారనీ, దాన్ని రానివ్వలేదు.

మూడో సారి, "నిర్మాణం కోసం విధ్వంసం" అన్న కార్యక్రమం క్రింద ఊళ్ళో ఒక పద్ధతిలో లేకుండా, ఊరి అందానికి మచ్చల్లా ఉన్నాయని, తమకు నచ్చని వాళ్ళ పాకల్ని పీకేయించారు. చిన్న కమతాల్లో సేద్యం చేస్తే పెట్టుబడికూడా గిట్టుబాటు కాదని, ఎన్నో సెంటూ అరెకరమో ఉన్న చిన్న చిన్న రైతుల భూముల్ని తమ భూముల్లో కలిపేసుకుని, వాళ్ళని పాలేళ్ళుగా చేసుకుని, వాళ్ళకు జీవనాధారం కల్పించారు.

(తరువాయి 43 .. పేజీలో)

నవయుగవారి
నూతన ప్రచురణలు
మీయింట వెలిసే
సాహితీ
ముత్యాలు

ఇల్లిందల
సరస్వతీదేవి

పెళ్ళికొత్తుళ్ళు ----- 6-50
రంగవల్లి ------ 8-50

గంటి
వెంకటరమణ

విడినమబ్బులు - 6-50
ప్రాప్తం ------- 6-00

విమలారామం

మంచిని పెంచి చూడు 6-50

ఏజెళ్ళ రంగారావు

తుఫాన్ ------- 2-50

మీరే మూడు పుస్తకాలకు రూ.10
పంపిన పోస్టేజి ఉచితం.
V.P.P. పద్ధతి లేదు.

నవయుగ
బుక్ సెంటర్
విజయవాడ-520002

NAVRANG

# జనం

( 39 పేజీ తరువాయి)

ఇది పూర్వ రంగం ఇక ప్రస్తుతం.

ఆయన ఇన్ని మంచి పనులు చేసినా ఆయన్ని సరిగా అర్థం చేసుకోలేని చాలా మంది ఆయన వెనక గోతులు తవ్వడం ప్రారంభించారు. ఆయన పేరెత్తితేనే మండి పడ సాగారు రాను రాను అలాంటి వారి సంఖ్య మరీ పెరిగిపోతోంది.

మన కథాకాలం నాటికి, నాలుగో సారి వోట్లు వచ్చాయి మామూలుగా రాజుగారు, తామెన్నుకున్న నలుగుర్ని పిలిచి, నామినేషన్ల కాగితాలమీద వేలేస్తున్నారు కానీ, ఆ నలుగురూ మునుపటిలా బుర్ర వూప లేదు వేళ్ళూ వత్త లేదు. రాజుగారు కంగారు పడిపోయారు—వీళ్ళ బుర్రల కేమయిందా అని. వారు కంగారులోంచి బయట పడక మునుపే ఆ నలుగురూ ఆయన సన్నిధి నుండి బయట పడ్డారు.

ఆ రోజు సాయంత్రం, ముఖ్యుల మనుకున్న వాళ్ళు పది మందీ, వాళ్ళ వెంట మరో ఇరవై మందీ రహస్యంగా ఒక చోట సమావేశమయ్యారు. మాట్లాడుకున్నారు. చర్చించుకున్నారు. వాదులాడుకున్నారు. కొందరు వెళ్ళి మరి కొందర్ని పిలుచుకొచ్చారు. అందరూ కలిసి మళ్ళీ మాట్లాడుకున్నారు. పోట్లాడుకున్నారు. చివరి కెలాగైతే నేం అంతా ఒక నిశ్చయాని కొచ్చేసరికి అర్ధరాత్రి దాటింది. అందరూ వెళ్ళి పూజారి ఇంటి మీద పడి ఆయన్ని లేపారు. అంతమందికీ అక్కడ నిలుచునేందుకు కూడా స్థలం లేదు కనక దేవాలయం లోకి వెళదామన్నారు—వెళ్ళారు.మళ్ళీ మాట్లాడారు,చర్చించారు, చివర్న అందర్నీ ఆరుకో బెట్టి పూజారి అన్నాడు.

"మనందరికీ అన్యాయం జరుగుతోంది—కాదనను. ఇంత కాలానికైనా మీరా సంగతి గ్రహించ గలిగినందుకూ, మీలో ఈ మార్పు వచ్చినందుకూ నాకు చాలా సంతోషంగా ఉంది. కానీ ఆయనెదుర్కొనే బలం నాకు లేదు. నాకా ఉద్దేశ్య మూ లేదు. అదీగాక నాకు రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియవు. ఏదో కృష్ణా రామా అనుకుంటూ కాలం గడుపుతూన్న వాణ్ణి. నన్నీ రొంపిలోకి లాగకండి. మీలో యువకులూ, ఉత్సాహవంతులూ చాలా మందే ఉన్నారు. నేడు కాకున్నా రేపైనా మీలో ఎవరో ఒకరు, ఈ భారాన్ని వహించాల్సిన వాళ్ళే. కాబట్టి ఆ పనేదో మీరేచేస్తే బాగుంటుంది. అంతగా అవసరమైనప్పుడు, నాకు తోచిన సలహా లేవో నే నిస్తాను. . ."

ఆయన్ను పూర్తిగా మాట్లాడ నివ్వలేదు జనం. అలా వీల్లే దన్నారు. మీరు తప్ప మాకు గత్యంతరమే లేదన్నారు. అరిచి గీ పెట్టినా మిమ్మల్ని వదల మన్నారు. "న్యాయంగా ఈ పదవి తెల్లోళ్ళతో కొట్లాడి, జైలు కెళ్ళినందుకు మీకే రావలసింది. కనీసం అమ్మగారికి దిక్కూ దివాణం లేకుండా చేసిన ఆ మనిషి మీద పగ తీర్చుకునేందు కైనా మీరు. . ." అంటూన్న ఒక వృద్ధుణ్ణి మధ్యలోనే ఆపారు పూజారిగారు.

"నేను స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నది ఏదో పదవి దొరుకుతుందని కాదు. అప్పుడున్న పరిస్థితులూ, ఆ ఉద్రేకమూ అలాంటివి. ఇక అమ్మగారికి నీడ లేకుండా పోవడానికికూడా ఎవరో కారణమని నే ననను. ఒకరి కర్మకు మరొకరు కర్తలవడం వారి మీద పగ తీర్చుకోవడం నాకీ వయస్సులో ఆ మాట తలుచుకోవడమే హాస్యాస్పదంగా తోస్తున్నది . . ."



నిరీక్షణ

ఫోటో — కె. సత్యప్రసాద్
(బాపట్ల)

ఆ తరవాత ఆయన్ని మాట్లాడ నివ్వలేదు, వినే వోపిక లేని జనం. "కానేకా" దన్నారు. "వీల్లే" దన్నారు. కాళ్ళూ కడుపూ పట్టుకుంటామన్నారు. మీకే శ్రమా ఉండదన్నారు. "ఊఁ" అంటే చాలు అంతా తామే చూసుకుంటామన్నారు. కాదంటే అందరమూ కట్టగట్టుకుని ఏట్లో దూకి చస్తామన్నారు ఆ పాపమంతా మీకేనన్నారు మరేమేమో అన్నారు. వెర్రి బాపడు వినలేదు సరేమిరా "కాదు పో"మ్మన్నాడు. విసిగిపోయారు జనం.

"పోనీ ఈ ముసలాడ్ని బతిమాలడ మెందుకూ మన్లోనే ఎవర్నో ఒకర్ని నిలబెడదా" మనుకున్నారు. కానీ, నేనంటే నే నని ముందు కొచ్చిన ముప్పై మందిలో ఆ "ఒక్క" డెవ్వడో తేల్చుకునేందుకు జుట్టూ జుట్టూ పట్టుకోవాలిసి రావడంతో ఎటూ తోచక, ఎవరి జుట్టు వాళ్ళే పీక్కున్నారు. ఆఖర్న తెలివి గల వాడ ననుకునే పెద్ద మనిషొకడు లేచి, "అయ్యగారూ! చూస్తున్నారుగా భాగోతం. మీకు తప్పదు. కాదంటే ఆ దేవుడి మీద వట్టే" అన్నాడు. మళ్ళీ కాకిగోలగా వంత పాడారు జనం. చివరి కెలాగైతేనేం, మర్నాడు నామినేషన్ వేసేస్తానని, దేవుడి నెత్తికొట్టించి మరీ వట్టేయించుకున్నారు పూజారితో.

* * *

పోలింగ్ జరగడమనేది ఆ ఊరి చరిత్రలో అదే మొదటిసారి. అంతవరకూ రాజగారూ, వారు ఎన్నుకున్న వారూ, ఏకగ్రీవంగా ఎన్నికయే వారు.

ఆ ఊరి వాతావరణంలో ఎన్నడూ లేని మార్పొచ్చింది. ఎన్నడూ మాటకు మాటైనా అనుకోని జనం, తిట్టుకోవడాలూ తన్నుకోవడాలూ సాగించారు. ఎవరి విచారానికేది కారణమో తెలియదు కానీ ఆ స్థితిలో ఉన్న జనాన్ని చూసి రాజగారూ, పూజారీ ఇద్దరూ విచారించారు.

ఆ మరునాడే పోలింగు. సాయంత్రం రాజగారు ఊళ్ళో ముఖ్యులనుకున్న కొందర్ని ఇంటికి పిలవనంపారు. మనసులో ఏమున్నా, రాజగారి ముందు నోరు విప్పే ధైర్యం లేని జనం, పిలిచిందే మహా భాగ్యమని కాకున్నా వెళ్ళకుంటే ఏమవుతుందో నన్న భయంతోనూ, ఎందుకు పిలిచారో తెలుసుకోవాలన్న కుతూహలంతోనూ వెళ్ళక తప్పలేదు. తన ముందు చెప్పు లేసుకుని నడవడానికికూడా భయపడే వాళ్ళకు అర్ధాసన మిచ్చి ఆదరించారు రాజగారు. అంతే ఎంతో ఉప్పొంగి పోయారు వాళ్ళు. పైగా వాళ్ళెప్పుడూ చూసైనా ఎరగని పలురకాల ఫలహారాలు, పట్నం నించి తెప్పించిన, ఫారిన్ వని చెప్పబడే పానీయాలూ వచ్చాయి.

అర్ధరాత్రి దాకా చర్చలూ, మంతనాలూ సాగినయ్. వాగ్దానాలూ మరేవో దానాలూ పూర్తయినయ్. ఆ తరవాత జాగ్రత్తగా అడుగు లేస్తూ ఇళ్ళు చేరుకున్నారు జనం.

* * *

ఆ మరునాడు కాదు ఆ మరునాడు సాయంత్రం రాజగారు దర్జాగా ఊరేగుతున్నారు గుర్రబ్బండిలో. వెనకా ముందూ పక్కలా ఇసకవేస్తే రాలనంత జనం. ఊళ్ళో పాత ఇళ్ళ కప్పులు కూలేలా ధ్వనిస్తూన్న కేకలూ అరుపులూ, పూజారి గారింటి ముందు కొచ్చేసరికి, మరీ పెచ్చుమీరినయ్. పూజారి ఇంటి తలుపు తెరిచే ఉంది గానీ, రోజూ ఆ వేళకు వీధి అరుగు మీద కూర్చుని,రామాయణ పారాయణం చేసే పూజారి అక్కడ లేడు. ఆవేశంలో తాదాత్మ్యం పొందిన ఒక నలుగురు, కుతూహలంగా ఇంట్లో జొరబడ్డారు. మరి కొందరు వారి ననుసరించారు.

పూజా మందిరంలో పద్మాసనం వేసుక్కూర్చు న్నాడు పూజారి. తమ కేకలకు రెస్పాన్సు రాకపోవడంలో ఒళ్ళుమండిన వాడొకడు,ఆయన్ని అమాంతం పైకెత్తి షాక్ తిన్న వాడిలా వదిలేశాడు. పూజారి పడిపోయినా ఆయన వేసుకున్న ఆసనం మాత్రం విడిపోలేదు. జనం అరుపులు, అకస్మాత్తుగా ఆగిపోయాయి.

* * *

"వీళ్ళు, నేను సృష్టించిన మనుష్యు లేనా?" అన్న ఆశ్చర్యంలో మునిగి పోయాడేమో దేవుడు. ఆ రోజు తను పస్తున్న సంగతే మరిచిపోయాడు. ఆ తరవాత అలా ఎన్ని రోజు లున్నాడో జనం పట్టించుకోలేదు మరి.

*